ChimataMusic.com
Patha Patala Parnasala

# నేనొక ప్రేమ పిపాసిని.. నీవొక ఆశ్రమవాసివి

చిత్రం: ఇంద్రధనస్సు (1978)

పాడినవారు: బాలు

సంగీతం: కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

ఆఆహా.. ఆఆఆహాహా.. ఆఆఆఆ..ఆహా.. ఆహా

నేనొక ప్రేమ పిపాసిని.. నీవొక ఆశ్రమవాసివి

నా దాహం తీరనిది.. నీ హృదయం కదలనిది

నేనొక ప్రేమ పిపాసిని.. నీవొక ఆశ్రమవాసివి

నా దాహం తీరనిది.. నీ హృదయం కదలనిది

ChimataMusic.com
Patha Patala Parnasala

నేనొక ప్రేమ పిపాసిని..

చరణం 1:

తలుపు మూసిన తలవాకిటనే పగలు రేయి నిలుచున్నా

పిలిచి.. పిలిచి.. బదులే రాక అలసి తిరిగి వేళుతున్నా

తలుపు మూసిన తలవాకిటనే పగలు రేయి నిలుచున్నా

పిలిచి.. పిలిచి.. బదులే రాక అలసి తిరిగి వేళుతున్నా

నా దాహం తీరనిది.. నీ హృదయం కదలనిది

నేనొక ప్రేమ పిపాసిని..

చరణం 2:

పూట పూట నీ పూజ కోసమని పువ్వులు తెచ్చాను
ప్రేమభిక్షను పెట్టగలవని దోసిలి ఒగ్గాను
నీ అడుగులకు మడుగులొత్తగా ఎడదను పరిచాను
నీవు రాకనే.. అడుగు పడకనే.. నలిగి పోయాను

నేనొక ప్రేమ పిపాసిని..

<u>చరణం 3:</u>
పగటికి రేయి.. రేయికి పగలు.. పలికే వీడ్కోలు
సెగరేగిన గుండెకు చెబుతున్నా.. నీ చెవిన పడితే చాలు
నీ జ్ఞాపకాల నీడలలో నన్నెపుడో చూస్తావు
నను వలచావని తెలిపేలోగా నివురై పోతాను

నేనొక ప్రేమ పిపాసిని.. నీవొక ఆశ్రమవాసివి
నా దాహం తీరనిది.. నీ హృదయం కదలనిది

ChimataMusic.com
Patha Patala Parnasala

నేనొక ప్రేమ పిపాసిని..